# ప్రేమకు కత్తి పోట్లు

నిశాదేవి నీలిఛాయలు లోకాన్ని ముంచెత్తడానికి యెదురుచూస్తున్నాయి. సంపూర్ణ శోభగొన్న సంధ్యాదేవి సర్వజగత్తును ఆవరించి చల్లని సమీరస్పర్శలో పులకరించిపోతూంది. గ్రామపు పడమటి దెసన దూరముగ విశాలోన్నతమైవున్న మేడతిప్ప గంభీరముగ ఉంది. దాని కొకప్రక్కన చెఱువు నీటితో నిండుగా ఉంది. గాలిసోకున నీటిమీద లేస్తున్న అలలు మిలమిలలాడుతూ పోయి గట్టుకు తగులుతున్నాయి. వాటిమీద నీటి బాతులు తేలిపోతున్నాయి. నీటి దరిని తెల్లనికొంగలు ఒంటికాలి జపముచేస్తున్నాయి. చల్లనిగాలులు ఒడుపులాడుపులుగ వీస్తున్నాయి.

వెంద్రుకలు తెల్లబారిన అరవయ్యో పడి ప్రయాణికుడు చెఱువుగట్టుమీద నడుసున్నాడు. చేతికర్రను మధ్యమధ్య నేలకానిస్తున్నాడు. అతని ముఖములోని ముడుతలు జీవితానుభవానికి చిహ్నాలుగ వున్నాయి. తెల్లని తలగుడ్డ అతని హోదాకు నిదర్శనముగ వుంది. చెఱువుగట్టుమీద నడుచుకొంటూ వెళ్లి రైలు కట్టను చేరి పట్టాల మధ్య నిలబడ్డాడు. లైనుమీదుగ దృష్టిసారించాడు. సమానాంతరములుగ వున్న ఇనుపపట్టాలు జీవితగమనాన్ని వివరిస్తూ—అదృష్ట దురదృష్టాలు, సుఖదుఃఖాలు, మంచిచెడ్డలు—ఇలాంటివంతా సమానాంతరములని నిరూపిస్తూ కనిపించాయి. గంభీరనిలయమైన అతని ముఖములో చిఱునవ్వు లీలగ గోచరించి మాయమయింది. తలెత్తి పైకి చూచాడు. ఆకాశము నీలివర్ణాన్ని పొంది ఎక్కడో ఎత్తుగ బోర్లించినట్లు కనిపించింది. గాలిలో మందయానము చేస్తున్న పక్షులు అతనిహృదయాన్నొకక్షణకాలము ద్వేషపూరితము

అంజిరెడ్డి



చేరాయి. అక్కడనుండి నేరుగ చెరువిప్ప మీదకు నడిచాడు. ఒకసారి నలుదిక్కులు పరిశీలించాడు. గ్రామము, చెఱువు, పంట పొలాలు—వీటికి గల సంబంధబాంధవ్యాలు పరిపూర్ణమై తోచాయి. విశాలమైన నల్ల బండమీద కెళ్ళి కూర్చున్నాడు. సంధ్యా దేవిని కిరణహస్తాల్లో యిముడ్చుకొని పడమటి కొండలమాటు కెళ్తున్న అరుణ రవిబింబాన్ని చూస్తుండిపోయాడు. అనుకోకుండ అతని నయనాలు జలపూరితమయినాయి. కొన్ని సంవత్సరాలు వెనుకకెళ్ళింది అతని దృష్టి.

సరిగ్గా అదే సమయాన అక్కడకు కోసు దూరాన యిసుకదిన్నె మీద నిర్మితమైన మట్టుకొట్టము ముంగిట యిసుకలో కూర్చున్న యువకుడు చలనరహితముగ ఉన్నాడు. అతని శరీరము చలనరహితము. మరి హృదయమా? అది ఆచుట్టుప్రక్కలనున్న తోటచెట్లమీది రెండుటాకుల గలగలశబ్దాలను పోలివుంది. అతని దినచర్య అర్థరహితము—దృష్టిశూన్యము హృదయము వేదనాపూరితము. అతని ముఖకవళికలు అతని వయోగమనాలకు పొత్తులేదని తెలుపుతున్నాయి. అతని కనురెప్పలు బాధగా మూతలు పడ్డాయి. కొద్దిక్షణాలలో 'గంగా!' అంటూ త్రుళ్ళిపడి, లేచి నిలబడ్డాడు. ఎదురుగ నేల వాసనపడుతున్న గజ్జికుక్క కనిపించింది. 'నీకు పట్టిన గజ్జి బాహిరము. నాకు పట్టినగజ్జి అంతరము' అంటూ వెళ్ళి తోటిచెట్టు మొదట కూర్చున్నాడు. ఎదురుగవున్న నీటిపడియలో తేలుతున్న చిన్నిపూల మెల్లగా మునిగిపోతూ కనిపించింది. అతని కండ్లు చెమ్మగిల్లాయి. ముఖము వంచి యిసుకను చూస్తుండిపోయాడు. ఆలోచనలు వెనుకకు పోయాయి.

## మొదటి బహుమతి పొందిన కథ.

ప్రేమించాడు. ప్రేమ చూరగొన్నాడు. అన్యాయం చేయాలని ఊహామాత్రంగా అయినా కోరుకొనలేదు. అయినా ఆమె మరణానికి కారణమైనాడు. కన్నకొడుకూ తనకు కాకుండా పోయినాడు. నిష్కృతి లేదా? ఎప్పటికి అయినా ఉన్నది అని చాటుతుంది ఈగాథ.

* * *

సంక్రాంతి సరిగ్గా వారముంది. పండుగ నెల పవిత్రత గ్రామీణులలో తొణికిసలాడుతున్నది. ఏ యింట చూచినా పండుగ అప్పుడే వచ్చేసినట్లుంది. ప్రతి యింటిగోడలూ పచ్చని పూతలతో నునుపెక్కుతున్నాయి. నలువురొకచోట చేరితే చాలు, పండుగ పరాచికాలు మొదలవుతున్నాయి. గ్రామ గ్రంథాలయము నుండి బయటికివచ్చిన కృష్ణారెడ్డి యింటింటా వెలుగుతున్న పండుగకళను చూస్తూ యిల్లుచేరాడు.

కృష్ణారెడ్డికి అన్నములో మారు వడ్డిస్తున్న లక్ష్మి 'అన్నా! మన దిన్నెకయ్యల్లో యీ పాలు తొలిపంటగా ఎర్రబక్కవరి కోస్తున్నారు. నాన్నకు అన్నము పంపాల్సివుంది. సేద్యగాళ్ళంతా పొలముమీదే వున్నారు' అన్నది.

'అయితే నేను పట్టుకెళ్తాను.'

'నీవా!!'

'ఏం?'

'ఎవరన్నా చూస్తే నవ్వుతారు, పెద్దరెడ్డిగారి బియ్యే అబ్బాయి పొలానికి అన్నము పట్టుకుపోతున్నాడని.'

'ఓస్! అంతేగదా. అన్నము పెట్టు లక్ష్మీ! పట్టుకెళ్తాను' అంటూ చెయ్యి కడుక్కొని లేచాడు. అన్నము పెట్టె టిఫిన్ కారియరు అందించింది లక్ష్మి.

* * *

దిన్నె పొలపుమట్టుకొట్టము గుంజకు కట్టిన లేగదూడ 'అంబా' అని అరిచేసరికి నిదురపోతున్న కృష్ణారెడ్డి ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు. దూరంగా చెరువుగట్టుమీద నడుస్తున్న పశువులమందలు తెల్లగా కనిపించాయి. సంధ్యాసమయమనుకొంటూ లేచి కడవలోని నీటితో ముఖంకడుగుకొని కొట్టము వెలుపలకొచ్చి నిలబడ్డాడు. ప్రక్కనే ఉన్న సజ్జచేను నిండుగా పెరిగి కంకిపట్టివుంది. చేనుమధ్య మంచెమీద నిలబడినపడుచు వడిసెల త్రిప్పుతూ కేకలేసిపిట్టలు తోలుతూంది. పిట్టలుకిలకిలమంటూ గాలిలోనికి



సురితున్నాయి. అల్లంత దూరాన కయ్యల్లో వరి కోస్తున్న కూలీలు జానపద గేయాన్ని ఆలాపిస్తున్నారు. పసిడికాంతులీనుతున్న వరిపంట గాలి తాలున వంగి ఊగుతూ లయ వేస్తూవుంది.

కాయకష్టము చేసి పండించినోడా !
కోయ్యరా నీపంట కట్టుదలతోడా ॥కాయ॥
విత్తనము పెట్టావు పచ్చభూమికి నీవు !
పత్తుచి తనుకొంటు పట్టువీడవు నీవు ॥కాయ॥
తొలివానజల్లుతో చెఱువు నిండాగానె
పారుపోసినోడ దున్ని నావూభూమి ॥కాయ॥
చదునుచేసిన కయ్యలో చెంగత్తు వేశావు
మలివాన జల్లుతో నాటు వేశావురా ॥కాయ॥
కదలివచ్చిన జల్లునా కలుపు తీశావురా!
తిరిగిచూచేసరికి పొటవీడిన పంటరా ॥కాయ॥
కోతయిన వెంబటే ఓదపడ్డాదిరా!
ఓదపంటను నీవు పిడివాటు పడతావు ॥కాయ॥
పాటుపట్టిన పంట కుప్పగా వేస్తావు
కుప్ప నూర్పిడిలోన యెంకితో వుంటావు ॥కాయ॥

ఎంకితో నీవుండ, నీతోడ యెంకుండ
మనకాపు మనసంత మమతతో నిండురా ॥కాయ॥

భావపూరితమైన పాటను వింటున్న కృష్ణారెడ్డి కొష్టము తాటాకు 'టప్' మనేసరికి తిరిగి చూశాడు. చిన్న రాయొకటి తాటాకులో కూరుకుపోయి ఉంది. మంచెమీద ఒయ్యారంగా నిలబడి వడిసెల వరిచేను కొంటున్న పడుచును చూశాడు. చేనిలోనికి దిగి పజ్జపైరుమధ్య కలిసిపోయాడు. పిట్టకూత వినిపించింది. పడుచు తిరిగి చూసింది. పిట్టొకటి వాలటము కనిపించింది. చిలిపిగా పెదాలు బిగించి వడిసెల సరిచేసి విసురుగా త్రిప్పి విసిరింది. జుయ్యిమంటూ వెళ్లిన రాయి వాలీవాలకముందే 'అమ్మా!' అన్న మాట మెల్లగా వినిపించింది. ఆశ్చర్యపోయిన పడుచు జింకపిల్లలా అక్కడకు పరిగెత్తి నిలబడిపోయింది. చేతితో కణత నొక్కిపట్టుకొని నిలబడివున్న కృష్ణారెడ్డి కనిపించాడు. తత్తరపోయి, భయముతో వణికిపోతూ నిలబడింది. పెదాలు కదులుతాయేకాని మాట పెగిలిరాలేదు. అది గమనించిన కృష్ణారెడ్డి 'ఏమీ లేదు. నీవు విసిరిన రాయిచ్చి తగిలింది' అంటూ చిఱునవ్వు నవ్వాడు.

'మిమ్మల్ని...చూ...చూడలేదు...చిన చిన రెడ్డిగారూ!...ఇటు ప్రక్క...పిట్టొకటే...వాలింది...కోపంగా పలుకురాయి విసిరాను' అంటూ నసలసాగింది.

చిన్నగా నవ్వుతూ 'పెద్ద దెబ్బేమీ తగలేదు' అంటూ చెయ్యితీశాడు. కణత చిట్లివుంది. రక్తము కొంచెము కారుతూంది.

'అయ్యో! చర్మము చిట్లింది. పలుకురాయి తగిలితే, పెద్దదెబ్బేమీ లేదంటా వేమిటి? నెత్తురుకూడ వస్తూంది. ఉండు. ఇప్పుడే వస్తాను' అంటూ పజ్జకర్రలను విరగ

# ప్రేమకు కత్తిపోట్లు

త్రొక్కుకుంటూ పరిగెత్తింది. రెండు నిమిషాల్లోనే అక్కడ వాలి 'ఊర్కోండి' అంటూ చేతిలోని పచ్చితాటాకు బూజును గాయానికి కంటించసాగింది. బాహుమూలాలను మధ్య దిగువన కొంచెమే అలసటచే వ్రాగిపోతూ ఊబికి ముందుకు వచ్చి ఉన్న చనుగట్టుమీంచి అతనిదృష్టి చుబుకానికొక ప్రక్కనున్న చిన్నినల్లని పుట్టుమచ్చమీదకు పోయి నిలబడింది. అలల పరిధులతో నిండిన అతని మెదడు దేనికోఅకో వెదుకసాగింది. జ్ఞాపకాలు మేలుకొంది. 'అవును. ఆ పిల్లో అన్నది మనసు. బాల్యస్మృతులు మెలివడసాగాయి.

అప్పుడు తనకు పదమూడేండ్లు. ఆ రోజు తను యింట్లోంచి బయటకొచ్చేసరికి తొమ్మి

ఉపాధ్యాయుడు గుణింతాలు చెబుతూ ఒకరు గంటకు ఒక మైలు నడిచితే రెండు గంటలకు రెండుమైళ్ళు నడవగలరంటూ ఒక ఉదాహరణం ఇచ్చారు. ఆలాంటి లెక్కలమీద సందేహాలు ఏమైనాఉంటే అడగమని పిల్లలతో చెప్పారు ఆయన.

ఒక విద్యార్థి లేచి ఇలా అన్నాడు:

"ఒక కన్నుతో చూస్తే ఒక కుర్చీ కనిపిస్తుంది. మరి, రెండు కళ్ళతో చూస్తే ఎన్ని కనుపిస్తాయండి?"

—వంకాయల విశ్వనాథం
(విశాఖపట్టణం—1)

దేండ్లపిల్ల కేకలుపెడుతూ పరుగెత్తివచ్చి తనను ఢీకొని క్రిందపడింది. 'ఏడుస్తూ పొట్టేలు తరుముతుంది' అంటూ అప్పుడే అక్కడికి వచ్చిన పోతరించివున్న పొట్టేలును చూపింది. దాన్ని చూసేసరికి భయమేసి, ఆ పిల్ల చేయి పట్టుకొని లోనికి పరిగెత్తాడు తను. అది చూచిన అమ్మ తనమీద కోపపడుతూ 'గంగా! యింటికి పో! వీడు మరీ అల్లరి వెధవయిపోతున్నాడు' అంటూ దాని చేయి విడిపించింది. ఇంట్లోకివచ్చిన పొట్టేలును చూచి అమ్మకూడ బిత్తరపోయి సేద్యగాణ్ణి కేకేసింది. వాడు పరుగెత్తుకొంటూ వచ్చి దాన్ని తరుముకుపోయాడు. తామిద్దరూ నవ్వేశారు. అమ్మకూడ నవ్వింది. ఒకరోజు తనయింటి కమతపు తలమునిషి పెదగముడుతో వచ్చింది గంగ. అప్పుడు తెలిసింది గంగ పెద్దగముడు కూతురని. తర్వాత కొన్ని నెలలకు తనయింటిదగ్గర యింటిపనులో అమ్మకు సాయపడటానికి ఏర్పాటయింది గంగ. తనూ, గంగా, లక్ష్మి కలిసి ఆడుకునే వాళ్లు. ఒక్కొక్కసారి చిలిపిగా యేమేమో అల్లరిపనులు చేసి దాన్ని యేడిపించేవాడు తను. ఆఖరుకు కొట్టటముగూడ సంభవించేది. తన అల్లరికి సన్నగా మూలుగుతూ తనముఖంలోకి చూస్తూ నిలబడేది. అలాంటప్పుడు అది తనకు చాల అందముగ కనిపించేది. అది చూడటానికే తను దాన్ని యేడిపించేవాడు. తను అలాగే చూస్తుంటే తటాలున ముక్కుపట్టుక లాగి లోపలకు వుడాయించి అమ్మదగ్గర నిలబడి చిలిపిగా చూచేది తనవేపు. 'తల్లి లేని పిల్లను యిలా యేడిపిస్తావేమిట్రా?' అంటూ అమ్మ తనను కోపపడేది. తర్వాత రెండేండ్లకు పెదగముడు దిన్నెపాళెం పాలిమేరలో గ్రామికొన్నాడు. తలమునిషి పనికి, స్వంత సేద్యము చేసుకోటానికి వసతిగా వున్నందున దిన్నెపాళెం చేరాడు కూతుళ్లిద్దరితోను. గంగ తన యింటినుండి పోయేటప్పటికి యౌవనములో అడుగుపెడుతుంది. అప్పుడు దానికి పదమూడేండ్లు. కొంతకాలం తర్వాత తన తల్లికూడ మరణించింది. నాలుగేండ్ల తర్వాత గంగ మరలా తటస్థించింది. ఇలా అనుకొంటూ గంగముఖంలోకి చూచాడు. దేన్నిగురించో దీర్ఘముగ ఆలోచిస్తుంది.

'గంగా!' అన్నాడు అనురాగముతో. గంగ ఉలికిపడి చూచింది. తనమీద పూర్తిగ వాలిపోయి, తనవక్షానికి తల ఆన్చి కూర్చొని ఉన్నాడు. తాను అతని తల నిమురుతూవుంది. ఒకసారి యిద్దరూ పులకరింతలతో చలించారు. ఇద్దరకూ సిగ్గువేసింది. గంగ అతనిని తటాలున రెండు చేతులతో నెట్టివేసి పక్కజరిగి కూర్చుంది. తలవంచుకుని పచ్చికలోకి చూడసాగింది. పాదముల అంచులు సన్నని పగుళ్లువారి కాయకష్టానికి నిదర్శనములుగ ఉన్నాయి. కాళ్ళకు వేసికొన్న సన్నని కడియాలు, గొలుసులు; చిలుకపచ్చ నేతచీర, సన్నని పూలద్దబడిన పలుచని రవికె; చేతులకున్న మట్టిగాజులు; మెడలోని బంగారు గొలుసు; చెవులకున్న కమ్మలు; ముక్కుకొక ప్రక్కనున్న పుడక; నుదుటనున్న కుంకుమబొట్టు—గంగ అలంకరణం పల్లెటూరి నిరాడంబర నాగరికతను చాటుతుంది. చీర చెంగులు కొంచెము పెకి జరిగి వున్నందున కనిపిస్తున్న కాళ్ళు పసిడి

కొంత తీసుకున్నాయి—చేతులు నాజూకైన వంపు దిరిగి ప్రత్యేకాకర్షణకు నిలయమై వున్నాయి—ఒరిగి కూర్చొన్న తీరులోని లోటుపాట్లను కప్పిపుచ్చుతూ ఒయ్యారాన్ని ఒలకరిస్తున్నది సన్నని నడుము—పరిపూర్ణ యౌవనమని నిరూపిస్తూ పట్టివున్న రవికతో పోటీపడుతూ ఊపిరి నిండుగావున్న చనుదోయి కంఠసీమ కొంత తీసుకొంటుంది—కోలముఖమున వంపు తిరిగిన కనుబొమలు, మిలమిల మెరిసే నయనాలు, నాజూకైన నాసిక, రహస్యాలు చెబుతామంటున్న పెదాలజంట, చుంబించ బుద్ధిగొలిపే ముఖకమలము—అన్నీ అందానికి ఆటపట్టులుగా వున్నాయి. సౌందర్యరాశి గంగను ఎగాదిగా చూస్తూ ముందుకువంగి 'గంగా! చాల పెద్దదానివై పోయావు' అన్నాడు మురిసిపోతూ. జడకొస నలిపివున్న రంగు పేలికను సరిచేస్తున్న గంగ తలెత్తి చూచి చిఱునవ్వు నవ్వింది.

'గంగా! నిన్ను పూర్తిగ మరిచిపోయాను సుమా!' అన్నాడు బాధగా.

'అవును. పెదరెడ్డిగారి ఒక్క కొడుకువు కదూ. మాబోటివాళ్ళను మరిచిపోవటము తప్పుగాదులే' నవ్వుతూ అన్నది.

"అయితే నేను గర్వపోతు నంటావు."

'నే ననలేదు. అన్నీ నీవే అనుకొంటావు.'

'మరి?'

'మరీ—మన సంగతి తెలిసిందేగా?' చిన్నగా నవ్వింది.

'ఊరికే నవ్వకు. నీ నవ్వు పదునెక్కుతుంది.'

'పోయి ఆ మడుగులో దూకు. తగ్గిపోతుంది. చప్పగా.' కిలకిలలాడింది గంగ.

'ఏ మడుగులో?' తులిపిగా చూచాడు.

'అబ్బో! పర్వాలేదు. పెదయి పెద్ద చదువులు చదువుతున్నావుగ మరీ. ఆ ముక్కు చూడు. కోటేరుమాదిరి ఎంత బాగుందో.' పకపకలాడింది.

'అదేను గంగా! నిన్ను చూచిన తర్వాత ఆ ముక్కు పట్టుకలాగేవాళ్ళకు దూరముగ ఉండాల్సి వస్తుందే అనుకొంటున్నాను.'

గంగ ముఖము క్షణములో వివర్ణమయింది. తల వాల్చేసింది. వచ్చికమీద రాలిన కన్నీటి బిందువులు చూచిన కృష్ణారెడ్డి ఆశ్చర్యపోయాడు. ముందుకు వంగి గంగ చుబుకము పట్టి పైకెత్తాడు. గంగ కనురెప్పలు మెల్లిగా మూతలు పడ్డాయి. మరి రెండు బిందువులు కొలకులనుండి మృదువైన చెక్కిళ్ళమీదుగా జారాయి. 'దేనికి గంగా! ఏడుస్తున్నావు?' అన్నాడు. తటాలున కొంగుతో తుడుచుకొంటూ 'ఎవరేడ్చేది? నే నేడవటం లేదే!' అంటూ తెచ్చిపెట్టుకొని నవ్వింది.

'తప్పించుకో జూస్తున్నావా గంగా! నిజము చెప్పు నీవు దేనికేడ్చావో?' గంగ చేతిలోని వడిసెల తీసికొంటూ అన్నాడు.

'పిట్టవాలిందంటే చేను పాడవుతుంది.' లేచి వెళ్ళబోయింది గంగ. వడిసెల కొనలు పట్టుకొని విసిరి లాగాడు. పోయి గంగ నడుముకు తగులుకొన్న వడిసెల గంగను కృష్ణారెడ్డి ఒడిలో ఉంచింది. 'చెప్పు గంగా! లేకపోతే విడువను' అంటూ వడిసెల బిగించి పట్టుకొన్నాడు.

'చెప్పటానికి యేమీ లేదు. విడువు. గతి తప్పిందంటే నాశనానికి దారి తీస్తుంది... పరోక్షపూజే మిగిలింది...అంతకు మించి నాకేమీ లేదు...మనసు బాధ పడటముతప్ప యేమీ ఉండదు. నన్ను వదులు. నీ కాళ్ళు పట్టుకొంటాను. నోసట రాతి అసమానము కృష్ణా!' అంటూ అతని ముఖములోకి చూచి పెగిలివస్తున్న దుఃఖాన్ని మ్రింగబోయి వెక్కిళ్ళు పెట్టసాగింది చిన్నిపాపలాగ.

'గంగా! నా కరము కావటము లేదు. సరిగా చెప్పు, ఆ చెప్పేది' అన్న అతని మాటలకు ఆశ్చర్యపోయి అతని ముఖంలోకి చూచింది. అందులో యేమి కనిపించిందో కాని 'భలే అమాయకుడివి. చిన్నిపాపవి' అంటూ నవ్వేసింది.

'నవ్వు కొద్దిసేపు, యేడుపు కొద్దిసేపు, ఏమిటిది? ఆ యేడ్చేదేదో సరిగా యేడవరాదూ?' చిరుకోపాన్ని చూపాడు.

'దాటిపోతే మళ్ళీ ఇలాంటి సమయము రాదేమో. మీ హృదయంమీద ముఖంపెట్టి యేడ్చుకొంటాను. అట్లన్నా కొంత తృప్తి ఉంటుంది. నాలు గేండ్ల తపసుకు ఫలితము' అంటూ అతన్ని కౌగిలించుకొని వెక్కిళ్ళు పెట్టసాగింది. ఆశ్చర్యము, కోపము, చివరకు విసుగు కూడ కలిగిన కృష్ణారెడ్డి 'ఛత్ ఫో! మొండిఘటానివి. నీతో పలకను' అంటూ మరో ప్రక్కకు తిరిగి కూర్చొన్నాడు. అర్థముకాని గంగ ప్రవర్తన అతని మెదడులో తలాతోకాలేని ఆలోచనలు రేపింది. 'గంగా!' అంటూ తిరిగిచూచి ఆశ్చర్యపోయాడు. గంగ అక్కడ లేదు. మంచెదగ్గర కొట్టముదగ్గర కూడ చూచాడు. అక్కడా కనిపించలేదు. గంగనుగూర్చి ఆలోచిస్తూనే తండ్రితో ఇంటికి నడిచాడు. చీకట్లో నడిచేప్పుడు రెండు మూడు మార్లుకూడ త్రొక్కాడు.

* * *

కృష్ణారెడ్డి బి. ఏ. పరీక్షలు వ్రాసి పాసయ్యాడు. పై చదువులకెళ్ళటము ఆ సంవత్సరానికి ఆపుకొన్నాడు. అతనికి మనసేమీ బాగుంటము లేదు. గంటలతరబడి గంగనుగూర్చి ఆలోచిస్తూ కూర్చునేవాడు. అతని దృష్టిలో గంగ పీఠము వేసింది. గంగకొఱకు ఆరాటపడుతున్న అతని హృదయము ఆమెను అర్థము చేసుకోసాగింది. గంగను పూర్తిగ అవగాహన చేసుకొనేసరికి సంవత్సరముమీద కొన్ని నెలలుకూడ గడిచిపోయాయి. ఐదు సంవత్సరాలు గంగ తనను ప్రేమించవచ్చని పూజిస్తున్నదని తోచేసరికి ఉలికిపడ్డాడు.




చిత్రకారుడు—ఎస్. రఘురామారావు
(విల్లివాక్కం)

అది నిజమా? నిజమయితే సాధ్యమా? వర్గభేదాలు - అంతస్తులూ అతనియెదుట ఆకలిగొన్న క్రూరాటవీమృగాలుగా ప్రత్యక్షమయ్యాయి. గజగజలాడింది అతని హృదయము. సంఘం, కులం, అంతస్తులూ అంతమయ్యేను. అసలు ఆత్మబంధువు తండ్రి సమ్మతిస్తాడా?...తాను గంగను చేరదీసి స్థాన మివ్వలేడా? గంగ ప్రేమ గంగపాలేనా? దాని పవిత్రతకు తనలో స్థానములేదా? తానందుకు తగడా?...నాన్నను బ్రతిమాలుకొంటేనో? దేనికయినా సమ్మతేకాని, కులధర్మాల విషయములో వచ్చినా సంగు విడువడు. ఆయన ఉన్నతికి సోపానములయిన, వాటివల్లే అంతపెద్ద 'పెద్దరెడ్డిగారు' అనిపించుకొన్నాడు ఆ చుట్టుపట్ల. ఆయనకు వాటిని వదలి సంఘాన్ని యెదురొక్కగల శక్తి

లేదు. మరి తనకో? ఉంది. కాని, ఆత్మ బంధువులక్షోభ అణగారిపోతుంది. అట్లని అహోరాత్రం ఆరాధన చేస్తున్న గంగయెడ నిరాదరణ చూపటమా? వీలులేదు. తాను గంగకు దూరము కాలేదు. తన ప్రేమకు నాశన ముండకూడదు... తన చెల్లాయి పెండ్లి పాతికరోజు లుంది. చెల్లాయికి యింటి పనుల్లో సాయపడటానికిగా గంగను తీసుకురా పంపాడు తన తండ్రి. గంగ సాయంత్రానికి వస్తుంది. తనను చూస్తుందా? చూచినా గౌరవిస్తుందా? తప్పక గౌరవిస్తుంది. దాని ప్రేమ అలాంటిది. అది నిర్మలము. చిఱుత వయసులోనే సౌధము నిర్మించుకొని అందులో ఉంది. అది స్థిరము. గంగ నాది. క్షమించు గంగా! నిన్నర్థము చేసుకోలేకపోయాను. మనము బహిరంగంగా కాకపోయినా అంతరంగంగా దంపతులము - ఇలా ప్రేమభావపూరితమై గాఢముగ ఆలోచిస్తున్న కృష్ణారెడ్డి తలనొప్పి అనిపించి 'అబ్బా!' అంటూ వత్తిగిలి పడుకున్నాడు.

* * *

కృష్ణారెడ్డి కండ్లు తెరిచేప్పటికి గది మసక వెలుతురుతో ఉంది. దాహం వేసింది. ఎవరూ లేరు. లేవ ప్రయత్నించాడు. సాధ్యం కాలేదు. ఒళ్ళంతా బెండువారినట్లనిపించింది. కండ్లు మూసికొని మరోప్రక్కకు ఒత్తిగిలబోయాడు. తల క్రింద యేదో మెత్తగా కదిలినట్లయింది. కండ్లు తెరిచి చూచాడు. వంగి తన ముఖంలోకి చూస్తున్న గంగ కనిపించింది. తన తల మృదువైన గంగ అంకసీమపై నున్నట్లు గమనించాడు. బలహీనముగ చిఱునవ్వు నవ్వాడు:

'ఇప్పుడే కునుకు పట్టింది. పాడు నిద్ర!' నిదురను నిందించింది గంగ.

'దాహం గంగా!' అన్నాడు. ఆ ప్రక్కనే బల్లమీదఉన్న పాలగ్లాసులో మందు కలుపుతున్న గంగతో. 'దాహం గంగా!' అన్నాడు. 'అందుకే యిది!' అంటూ అతన్ని కొంచెము పైకి ఒత్తిగిలించి తలను తన వక్షాని కానించుకుని గ్లాసును నోటి కందించింది. గుటగుట త్రాగేసి 'గంగా! ఎప్పుడు వచ్చావు?' అన్నాడు.

'బాగా ప్రొద్దూకిన తర్వాత వచ్చాను. జ్వరములో పూర్తిగ స్మృతి దప్పిఉన్నావు. బస్తీనుండి డాక్టర్ను రప్పించారు. మందిచ్చిపోయాడు. చిన్నమ్మగారు పూర్తిగ యింటి పనుల్లో సతమత మవుతూంది. అందుకని నీ పరిచర్యకు నన్ను నియమించారు. చాల ప్రొద్దుపోయింది. పడుకో' అంటూ లేచి వెళ్ళి చాప పరుచుకొని పడుకొంది.

'గంగా! యిలారా!'

గంగ వెళ్ళి మంచంప్రక్క నిలబడింది.

'కూర్చో!'

'దేనికి? పురాణం మొదలు పెట్టటానికా?

# ప్రేమకు తత్తిపోట్లు

పడుకో ప్రొద్దుపోయింది. మేలుకోటం బాగుకాదు.'

'కూర్చోమంటుంటే!'

గంగ ప్రక్కనే కూర్చుని, యేమన్నట్లు చూచింది.

'గంగా! ఆరోజు...' అతని మాట పూర్తి కాకముందే నోటికి చేయి అడ్డము పెట్టి 'అదంతా నీకు జబ్బు నయమయ్యాక మాట్లాడుకొందాము. కండ్లు మూసుకు పడుకో' అన్నది గంగ.

'ఆ చాపమీ దేలా పడుకొంటావు?'

'నా ఒళ్లు కందిపోదులే.'

'నా ఒళ్లు కందిపోతుంది. కనుక, నా ప్రక్క పడుకో!' అంటూ పేలగా నవ్వాడు.

'నవ్వను సత్తువ లేదుగాని సరసమాడుతున్నావే! నోరుమూసుక పడుకో!' అంటూ చాపను మంచము దగ్గరగా లాగి పడుకుంది. దిండూ దుప్పటీవచ్చి అతని ముఖానపడ్డాయి.

'తిరిగి విసిరావా, నడుము విరుగతంతాను.'

'లేవగలిగితేగా. ఇప్పుడు తంతానికి' అంటూ దిండూ దుప్పటీ కలిపి వుబికివున్న వక్షానికి అదుముకుంటూ వెల్లకిలాపడుకొని మంచంమీంచి వంగిచూస్తున్న కృష్ణారెడ్డి ముఖంలోకి చూస్తుండిపోయింది.

'లేవ లేకపోతే, యిలాగే దొర్లి మీద పడతాను' అంటూ గడ్డం పట్టెమీద ఆనించి గంగముఖంలోకి చూస్తుండిపోయాడు. గంగ కృష్ణారెడ్డి ముక్కుపట్టుకలాగి కిలకిలలాడింది.

* * *

కృష్ణారెడ్డి తలను తొడమీద వుంచుకొని ముంగురులు సరిచేస్తూ అతని ముఖంలోకి చూచింది గంగ. పూర్తిగా పీక్కుపోయి వుంది. కండ్లు గుంటలుపడ్డాయి. మూడు రోజులనుండీ అలాగే స్పృహదప్పిపడి

ఒకడు:- ఈ ఊళ్ళో అనాథాశ్రమం స్థాపించాము. దానికేమైనా ఇప్పించండి.

ధనవంతుడు:- నా దగ్గర ముగ్గురు అనాథ బాలికలు ఉన్నారు. వాళ్ళను తీసుకువెళ్ళండి.

కనకుర్లపూడి హనుమంతరావు
(కావలి)

వున్నాడు. డాక్టరు ప్రతిపూటా వచ్చి చూచి పోతున్నాడు. జబ్బు తిరుగుముఖం పట్టలేదు. రోజు రోజుకూ అధికమవుతూంది. అంతక్రితమే అక్కడనుండి నిరాశతో లేచిపోతున్న లక్ష్మి 'గంగా! అన్నయ్య నిజముగ బ్రతుకుతాడా? డాక్టరు మా నాన్నతో అంటుండిన మాటలు విన్నాను' అంటూ కంటతడి పెట్టటము మనసులో మెదలేసరికి గంగ ఉలికిపడింది. 'లేదు. నా కృష్ణయ్య తప్పక బ్రతుకుతాడు' అంటూ అతని నుదిటికి చెంప ఆనించింది. అది మాడిపోతుందేమో ననిపించింది. చెమ్మగా తోచింది. హడలిపోతూ తలెత్తి ముఖములోకి చూస్తూ కూర్చుంది. ఆ వేడికి గంగ అంకసీమ ఉడికిపోతూంది. చెమటతో తడిసిపోసాగింది. చీరంతా ముద్దయిపోయింది ఐదు నిమిషాల్లో. అతని ముఖంమీది చెమట కొంగుతో తుడుస్తూ వీవనతో విసురసాగింది. ఆమె మనస్సు శంకించసాగింది. ఇంతేనా? తనకృష్ణ తనకు దక్కడా? రేయింబవళ్ళు తపసించి, కృష్ణ కొఱకు దేన్నయినా భరించ నిర్ణయించుకొందే తను. తనను కృష్ణకే అర్పించుకొందే. కృష్ణ తనకు కాకుండ పోతాడా?...పోడు. తనకృష్ణ తనను విడపోడు...కృష్ణా! ఐదేండ్లు తపసించానే నీకొఱకు. పరలోకంలోగూడ నీకు సుఖం దక్కదు, నన్ను విడిపోయావంటే...కృష్ణా! నా శరీరపు ప్రత్యణువునా నీవున్నావు. పోవద్దు. నన్ను విడిపోవద్దు. ఇదిగో కృష్ణా! నన్ను నీకర్పించుకొంటున్నాను. గంగ చెంపను అతని పెదాలకానించి వుండిపోయింది. గంగ కన్నీరు చెక్కిలిమీదుగా జారి అతని పెదాలు తడిపింది. చెంపక్రింద పెదవులు కదిలాయి. గంగ హృదయపుష్పము విప్పారింది. తలెత్తి చూచింది.

'గంగా! నేను నీకొఱకే గంగా! కాదనకు గంగా!' అన్న పలవరింతలాతని పెదాల నుండి మెల్లగా వెలువడ్డాయి. గంగ కన్నీటి బిందువులు అతని నుదిటిమీద పడి కంఠంమీదకు జారిపోయినయ్. 'నేనే కృష్ణా! ఇక్కడే వున్నాను. అలాగే కృష్ణా! నేను నీదాన్నే! కండ్లు తెరువు.' కృష్ణారెడ్డి తలను మెల్లగా వూపుతున్న గంగస్వరము బొంగురుపోయింది. ముఖము అతని ముఖానికి ఆనీ ఆననట్లుంచింది. అతని కనురెప్పలు మెల్లిగా విడివడ్డాయి. చూపులు పరస్పరము మెలివేసికొన్నాయి. చేతులు పైకెత్తబోయి విఫలము కావటము గమనించింది గంగ. వాటినెత్తి తన మెడకు చుట్టుకొంది. ఉన్నశక్తికొలది గంగతలను లాక్కున్నాడు. నాలుగుపెదాలు కలసి నాలుగు మాటలాడుకొంటూ చలించాయి. గంగ ముక్కుపుడక ధగధగలాడింది.

* * *

అర్థరేయి దాటింది. లక్ష్మి పెండ్లి యింక వారము రోజులే ఉంది. పగటి శ్రమ చేత

అందరూ ఆదమరచి నిదురపోతున్నారు. గాలి చెట్ల ఆకులుకూడ కదలనంతగా బిగుసుకపోయింది. కృష్ణారెడ్డికి మెళుకువ వచ్చింది. ఉడుకపెడుతూంది. లేవబోయి కాళ్ళమీద యేదో మెత్తగా వుండటమువలన కాళ్లు కదిలించక మెల్లగా లేచికూర్చొన్నాడు. మంచము ప్రక్క క్రింద కూర్చొని తన కాళ్ళొత్తుతుండిన గంగ అలాగే వెనుకకొరిగి నిదురపోతూంది. గవాక్షము ద్వార ప్రసరిస్తున్న వెన్నెల్లో గంగ ముఖము చిరు చెమటతో మిలమిలలాడుతూ పసిడికాంతులీనుతూంది. అలాగే తన్మయత్వముతో చూస్తూ వంగి పెదాలు గంగ ముఖానికి చేర్చబోయేసరికి గంగ ఉలికిపడి కండ్లు తెరిచింది.

'దొంగతనము చేస్తున్నావా? దొంగబ్బాయీ!' అంది చిన్నగా నవ్వుతూ.

'ఛత్. నోరు ముయ్! అంతా చెడిపేశావు' అంటూ లేచాడు.

'ఎక్కడికి?'

'ఇక్కడ ఉడుకపెడుతుంది. మేడ మీదకు.'

'వద్దు. మంచు కురుస్తుంది. గాలి కూడ మంచిది కాదు. ఆరోగ్యమింకా కుదుటపడక పోయె.'

'ఇది జూన్ నెలోయ్! నేను మేడమీదే గదిలో పడుకొంటాను.'

'పద బాబూ! నీ మొండి నీదే. నా కర్మ. మళ్ళి యేదన్నా దిగితే నేనున్నాగా పట్టుక ఊగులాడటానికి' అంటూ అతని వెనకనే నడిచింది మేడమీదకు. దీపము వెలిగించి, పక్క సరిచేస్తున్న గంగ అవయవాల కదలికలు కృష్ణారెడ్డికి గిలిగింతలు పెట్టాయి. వెనుకగా వెళ్ళి పట్టుకొన్నాడు.

'వదులు. ఏమిటీ పిచ్చి?'

'నీలోంచి వచ్చి నాలో చేరిన పిచ్చి. తప్పించుకోదలిచేవా? నలిపేస్తాను' అంటూ పడకమీద కూర్చున్నాడు.

'గంగా! నీకింత అందమెక్కడిది? ఎందుకది?'

'ఇలా నన్ను నాశనము చేయటానికి నన్నావరించిన శత్రువు' అంటూ గవాక్షము ద్వార మబ్బులమాటు కెళ్తున్న చంద్రబింబాన్ని చూస్తూవుండిపోయింది అతని ఒడిలో. కృష్ణారెడ్డి గంగను పొదివి పట్టుకొని ముఖంలోకి చూస్తూ కూర్చున్నాడు. గంగ మెదడు కుదులువడసాగింది దాని కనుగుణంగా ముఖకళలు మారసాగాయి. అవి తీవ్రమైన భయంకరరూపం దాల్చాయి. గంగ ముఖం చిరుచెమటలు పొందింది. వాటి ధాటికి తట్టుకోలేక 'ఏమిటాలోచిస్తున్నావు గంగా!' అన్నాడు. తటాలున తిరిగి అతని ముఖంలోకి నిశితంగా చూస్తూ 'అదే. నీ ముఖంలోని మూర్ఖతాపూరిత అమాయక రేఖల్ని గూర్చి' అన్నది.

'సరిగా చెప్పు గంగా!'

'సరిగానే చెబుతాను. విను. నేనుపుట్టింది నీకోసం. నేను బ్రతికుండగ నావలన నీమనసు బాధపడకూడదు...నావలన నీకు తలవంపులు రాకూడదు...జన్మజన్మాలకు మనము విడిపోకూడదు......నన్ను నీ యిష్టము వచ్చినట్లు చేసుకో యీరాత్రినుండి' అంటూ ముఖము రెండు చేతులతో కప్పుకొంది. అది బాధో లేక సిగ్గో? ముఖంమీంచి చేతులు తప్పించబోయి విఫలుడయ్యాడు. రెండు మూడు సన్నని శబ్దాలు వెలువడ్డాయి ఆ చేతులమాటునుండి. అవి దుఃఖజనితమో? సంతోషజనితమో? అర్థము కాలేదు.

'ఇలాగయితే నే వెళ్లిపోతాను' అనేశాడు తటాలున.

'దేనికనేం?' ముఖంమీది చేతులు తీసివేసికొంది ఆ మాటలంటూ. కృష్ణారెడ్డి నోరు తెరుచుకపోయింది. గంగ కండ్లను మిలమిల మెరిసే నీటిధారలు క్రమ్ముకున్నాయి. ముఖము ప్రత్యేక కళాపూరితమై ఉంది. అది బాధాపూరితమో, ఆనందనిలయమో? అర్థము గాక 'నీవు నాకర్థము కావటములేదు గంగా!' అన్నాడు.

'అట్లయితే నా జన్మ తరించింది' అంటూ ముఖాన్ని అతని వక్షానికానించి రుద్దుకోసాగింది.

'ఎన్నాళ్ళకు నాది నాకు లభ్యమయింది!' అంటూ గంగను అదిమిపట్టుకొని పడకమీదకు వాలుతూ అందిస్తున్న పెదాలను అందుకొన్నాడు. ఆ సమయాన వాటికేమనిపించిందో కాని, మేడ ప్రక్కనే వేపచెట్టుమీదున్న జంటపిట్టలు కిలకిలలాడాయి!

* * *

అర్థరాత్రి దాటింది. అంతా నిద్రపోతున్నారు. మేడమీద గదిలోని మసక వెలుతురులో జంటజీవులు ఒకదానిమీదొకటి వాలిపోయి మూగగా ఆలోచిస్తున్నాయి.

'కృష్ణా! సరిగ్గా, వరసగా పదమూరోజులు సుమా!'

'అయితే?'

'రేపు నీవు గొప్పగా పై చదువులకని మద్రాసుపట్నం వెళతావు... నే ... నేను పూరికే...నిర్జీవంగా...ఆ రోజు...ఆ రోజు వచ్చేవరకు కాలం గడపటానికి [illegible] పోతాను.' జీరపోయింది గంగ మృదుమధురస్వరము.

'నీవనేది నా కర్థము కావటము లేదు గంగా!'

'కాకూడదులే' అనుకొంది గంగ మనసులో తృప్తిగా. 'అర్థము కావటానికేముంది? ఇది ఆ...ఆఖరు రాత్రి...' అంటూ అతన్ని పెనవేసికొని మెలికలువడి బాధగా మూలిగింది. అతడామెను వీలయినంతగా చేతుల్లో...కాదు!! హృదయములోతుల్లో ఇముడ్చుకొంటూ ఓదార్చాడు.

* * *

కృష్ణారెడ్డి ఏప్రిల్ మాసారంభంలో మద్రాసునుండి తిరిగివచ్చాడు. తండ్రిముఖాన విచారరేఖల్ని గమనించాడు. అన్నం తినేప్పుడు 'లక్ష్మీ! నాన్న విచారంగావున్నాడు కారణం తెలుసా?' అన్నాడు.



చిత్రకారిణి—సి. సుమిత్ర (బందరు)

'అన్నా! గంగ యేమి చేసిందో తెలుసా' అన్న లక్ష్మి మాటలకు ఉలికిపడ్డాడు. ఆతురత నణచుకొంటూ ప్రశ్నార్థకంగా చూశాడు.

'ఎవడో పాడువెధవతో సంబంధం పెట్టుకొని గర్భిణి అయింది. నాలుగు నెలలు గడిచాక చెల్లెలుకు చెప్పింది. అది తండ్రికి చెప్పింది. దాని జీవానికి యేడ్చుకుంటూ యేదో జబ్బనే నెపముతో మద్రాసు తీసుకెళ్లాడు. కొన్నయిన తరువాత బిడ్డను నమ్మకమయిన పెంపుడులో వుంచి, దాన్ని యింటికి తీసుకువచ్చాడు మూడు రోజుల క్రితం. వచ్చిన ఉదయమే దాని శవము మంచినీటి బావిలో తేలింది. నీటికి వెళ్ళి కాలు జారి పడిందని పుకారు పుట్టించారు. అసలు విషయము మన రెండు కుటుంబాలకు తప్ప యెవరికీ తెలియదు. ఎంతగా అడిగినా, అది ఆ వెధవ యెవరయిందీ చెప్పలేదన్నయ్యా! గంగ యింత పాడుముండ అనుకోలేదన్నయ్యా!' అంటూ దొడ్లోకెళ్ళింది లక్ష్మి.

కృష్ణారెడ్డికి దూలము విరిగి నెత్తిన పడ్డట్లయింది. తలను శూలాలతో పొడుస్తున్నట్లు మెదడును పురుగులు తొలుస్తున్నట్లు బాధపడసాగాడు. రెండు అర్థరాత్రులందు గంగ అనిన మాటలు అతని మెదడును ద్రవీభవింప జేయసాగినవి. లేచి వెళ్ళి పడకమీద పడ్డాడు. 'గంగా! మూడు దినాలు వరుసగా నా ఆశయము వినిపించావే! అదంతా అదు

# ప్రేమకు కత్తిపోట్లు

గుండె పెట్టె—నా ఆనందము, పరువు ప్రతిష్ఠలు అన్నీ వాటికి నీ ఆత్మనే...బలి యిచ్చావా?' అంటూ పిడికిలి కొరుక్కున్నాడు. దిండును తలమీద పెట్టి అదుముకొన్నాడు. దానికింద వింత శబ్దాలు ఒకదాని తర్వాత ఒకటిగా బయటికొచ్చి గాలిలో కలసిపోసాగాయి.

* * *

మరుసటిరోజు పెద్దరెడ్డిగారు పెండ్లి విషయాన్ని గూర్చి చెప్పబోతుంటే నిర్లిప్తంగా తలూపసాగాడు కృష్ణారెడ్డి. అతని మనసు ఈ లోకానికే దూరముగా వుంది. అతని చూపులు ఎక్కడో శూన్యంలో దేనికొరకో వెదుకుతున్నాయి.

మరొక దినము గడిచిపోయింది. కృష్ణారెడ్డి కొరకు ఎదురుచూస్తున్న తండ్రికి కృష్ణారెడ్డి ఆ మధ్యాహ్నము స్టేషన్లో ప్యాసింజరు బండి ఎక్కుతుంటే చూచినట్లు ఎవరో ఒకాయన చెప్పాడు.

* * *

ఎనిమిదేండ్ల తర్వాత, యీనాటి సంధ్యా సమయాన, మేడతిప్పమీద తండ్రీ, దిన్నెకయ్యల సమీపంలోని యిసుకతిన్నెమీద కొడుకూ—ఇద్దరూ విషాదాన్ని అనుభవిస్తున్నారు. ఆ తండ్రి విషాదము అందివచ్చిన కొడుకు అంతులేకపోవటమువలన కలిగినది. మరి ఆ కొడుకుదో? ప్రేమపునీత—అనురాగవల్లరి—ప్రియబాంధవి — ఉన్నతాశయ యెడబాటువలన కలిగినది.

సూర్య భగవానుడు సంధ్యాదేవితో సహా చరమపర్వతం చరియలలోనికి దిగిపోయాడు. ఆ తండ్రి మేడతిప్పమీదనుండి యింటి ముఖం పట్టాడు.

కృష్ణారెడ్డికి అల్లంత దూరాన చక్కని ముస్తాబుల్లో గట్టుమీద నిలబడి నీటిపడియలోకి చూస్తున్న పిల్లవాడు కనిపించాడు. రమ్మని సైగ చేస్తూ యెదురు నడిచాడు. చెంగు చెంగున గెంతుతూ వచ్చి నిలబడిన పిల్లవాణ్ణి చూచి దిగ్భ్రమ చెందాడు. గంగ కళ్లెదుట ప్రత్యక్షమయింది. కళ్లు నీటిపొరలు పట్టాయి. పెదాలు వణికాయి.

'నీ పేరేమిటి? బాబూ!'

'గంగులు.'

కృష్ణారెడ్డి ఉలికిపడ్డాడు. వెన్నుపూస ఛట్ మన్నట్లయింది. మనసు నలిగిపోయింది. 'గంగా!' అంటూ కౌగలించుకొన్నాడు. బిత్తరపోయి చూస్తున్న పిల్లవాడితో 'బాబూ! నీవుపోయి మా నాన్న చనిపోయాడని చెప్పు. చెబుతావుకదూ?' అంటూ తన చిటికెనవ్రేలికున్న ఉంగరము తీసి పిల్లవాడి నడిమివ్రేలుకు తొడిగాడు. వెటకారంగా వదులయి కనిపించింది. తీసి జేబులో వేశాడు.

'మా నాన్న అంటే, మీ నాన్నా? మా నాన్నా?'

కృష్ణారెడ్డికి చెంప చరచినట్లయింది. 'మీ నాన్నే బాబూ!' జీరబోయిన స్వరముతో అన్నాడు.

'నాకు నాన్నగాని, అమ్మగాని లేరు. ఎప్పుడో చచ్చిపోయారు.'

కృష్ణారెడ్డి దుమ్ముపట్టి చినిగిపోయివున్న పంచెకొంగును ముఖానికి పట్టించుకొన్నాడు. ఎండలకాలపు పంకభూమివలె అతని హృదయము పగుళ్ళువారి చీలికలవుతూ వుంది.

'ఏడుస్తావెందుకు? అట్లాగే మా నాన్న చనిపోయాడని చెప్పి ఉంగరము చూపిస్తాలే, పిన్నికీ, తాతకు కూడా' అంటూ పెరిగిపోయివున్న అతని గడ్డము పట్టుక వూపాడు. కౌగలించుకోబోయేసరికి తప్పుకొని పరిగెత్తిపోయాడు. కనిపించినంతదనుక చూస్తూ నిలబడ్డాడు కృష్ణారెడ్డి. అతని పెదాలు ప్రాణంపోతున్న తెల్లని పేడపురుగులవలె కదలినవి. ఒకసారి దిన్నెపాళెంవేపు చూచాడు. రెండు కన్నీటి బిందువులు యిసుకలో రాలి యింకిపోయాయి. కొద్దిదూరములో చారలుగట్టి తెల్లగావున్న సమాధివేపుగా తీరుదప్పుతున్న అడుగులు వేస్తూ నడిచాడు.

* * *

అర్ధరాత్రవుతుంది. తలుపు తట్టినట్లనిపించి పెద్దరెడ్డిగారు లేచి వచ్చి తలుపు తెరిచాడు. "ఏమి? పెద్దన్నా! ఇంత రాత్రిప్పుడు వచ్చావు?' అన్నాడు.

'చిన్నరెడ్డిగారు...'

'ఏడీ? ఎక్కడ?' అంటూ బయటకు దూకాడు పెద్దరెడ్డిగారు.

'ఇంక మనకు లేడు. గంగసమాధిమీద ప్రాణాలు వదిలాడు' అంటున్న పెద్దగమడు దుఃఖాన్ని అణచివేసుకొంటూ పెదాలు బిగబట్టాడు. అలాగే చూస్తున్న పెద్దరెడ్డిగారు 'పెద్దన్నా! నా మనమడు గంగారెడ్డిని తెల్లవారేలోపల యిక్కడకు తీసుకురా!' అంటూ అక్కడే కూలబడ్డాడు. ఆకాశంలో—నల్లని నలుపులో – మిలమిలలాడే తారలను చూస్తున్న అతని నోటినుండి కొన్ని వాక్యాలు వెలువడ్డాయి. 'నిర్మల ప్రేమికుల హృదయాలు పసిపాపలు – బాధ అనేదాని పరిమాణశక్తులు యెంతయినా కావచ్చు. దానిని బయటపెట్టలేక ఆ హృదయాలు లోపలే కుమిలిపోతూంటాయి—శక్తివంతములయినా, అన్ని ఆవకతవకలకు నిలయములైన సంఘం, మతం, కులం, ధనం, అధికారం, గౌరవం, హోదా—వీటన్నిటికీ అతీతమైనది ప్రేమ ... కానీ – ఒక్కొకసారి యివన్నీ...ప్రేమకు కత్తిపోట్లు.' ★


## పంచాయతీ సమితుల జిల్లాపరిషత్తుల చట్టము

(తెలుగులో)

వెల: రు. 2-75 న. పై. పోస్టేజి అదనము

దొరకు చోటు: మనర్ల కృష్ణమూర్తిరావు, అడ్వకేటు, రామారావుపేట, కాకినాడ.

## తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయడమే కాకుండా ఈవ్యాధి, తనబంధములో చిక్కినవారిని ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి, చూపుమాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధిక దాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, గురదలు, కాళ్ళలో పగుళ్ళు, తూకం తగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ళ నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి అనేక వేల మంది తమబాధలనుండి నివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి. "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద ప్రాచీన యునాని వైద్యవిధానం ప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహముతగ్గి... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము 2 లేక 8 రోజులలోనే మీకు చాలాభాగము నివారణయగును. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్దివ్యయముతో సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేక పథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై ఇదివరకటికంటే ఎక్కువ రకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును. వివరములుగల ఇంగ్లీషుకరపత్రములు అడిగిన వారికి ఉచితముగా పంపబడును.

ధర : 50 మాత్రల సీసా రు. 6-75. ప్యాకింగు పోస్టేజి ఉచితము. లభించు స్థలము :

Venus Research Laboratory (A. P. W)

P O Box No 587, Calcutta.